మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 156
పేజీలు : 3

బుధవారం 31 డిసెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టీ-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in




# యూనివర్శిటీ ఆఫ్ మద్రాస్

## సవరణ బిల్లును వెనక్కి పంపిన రాష్ట్రపతి

**టీ మీడియా ,డిసెంబర్ 30, న్యూఢిల్లీ :**
యూనివర్శిటీ ఆఫ్ మద్రాస్ సవరణ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెనక్కి పంపినట్లు అధికారిక వర్గాలు మంగళవారం పేర్కొన్నాయి. రాష్ట్రపతి ఇటీవల బిల్లును పునర్విచారణ కోసం అసెంబ్లీకి తిరిగి పంపారని అధికారి తెలిపారు. అసెంబ్లీ ప్రతిపాదిత చట్టాన్ని పున:పరిశీలించాల్సి వుంటుందని అన్నారు. యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌ను నియమించే అధికారం తమకు ఇవ్వాలని కోరుతూ 2022 ఏప్రిల్‌లో స్టాలిన్ ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించింది. 168 ఏళ్ల చరిత్ర కలిగిన యూనివర్శిటీని రెండేళ్లుగా వైస్ ఛాన్సలర్ లేకుండా నిర్వహిస్తోందని, యూనివర్శిటీని నియంత్రించే లక్ష్యంతో రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది.ప్రస్తుతం యూనివర్శిటీ ఎక్స్-అఫీషియో ఛాన్సలర్‌గా పనిచేస్తున్న విసిని నియమించే మరియు తొలగించే అధికారాన్ని గవర్నర్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయడం ద్వారా మద్రాస్ యూనివర్శిటీ చట్టాన్ని సవరించాలని బిల్లు కోరింది. అయితే యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నియంత్రణ, విసి నియామకాలను నియంత్రించే నిబంధనలకు ప్రతిపాదిత చర్య విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ గతంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి ఈబిల్లుని రాష్ట్రపతి పరిశీలన కోసం రిజర్వ్ చేశారు.రెగ్యులర్ విసిలు లేకపోవడంతో యూనివర్శిటీ ఆఫ్ మద్రాస్ సహా 22 యూనివర్శిటీలు 14 కన్వీనర్ కమిటీల ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి.

# ప్రచార, ప్రసార మాధ్యమాల్లో సంచలన ఘటనలు

## 2025లో మీడియా

**టి మీడియా ,డిసెంబర్ 30, కరీంనగర్ బ్యూరో :**
ఎక్కడైనా నేరాలు చేయడం, ఆసక్తి సంఘటనలు వంటి తదితరాలు జరగడం చూస్తూనే ఉంటాం. కానీ ఈ 2025లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలు సంచలన ఘటనలు జరిగాయి. వాటికి ఈ జిల్లా సాక్ష్యంగా నిలిచింది. ప్రచార, ప్రసార మాధ్యమాల్లో చర్చనీయ అంశాలకు వేదిక అయింది. పలు నేరాలు, క్రీడా అంశాలు, ఆసక్తికర సంఘటనలు, పంచాయతీ ఎన్నికలు ఇలా ఈ ఏడాది వార్తాంశాలుగా మారాయి. ఆయా అంశాలు దేశ విదేశాల్లోని జిల్లా వాసుల్లో ఆసక్తిని కలిగించిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి వార్తాంశాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

**అదిగో పులి**
పులి, చిరుత వంటివి సంచారం వార్తాంశాలుగా నిలిచాయి. ఉమ్మడి కరీంనగర్? జిల్లాలో పలుచోట్ల కనిపించిన పులి, చిరుత ఫొటోలు, వీడియోలు వైరల్?గా మారాయి. గోదావరిఖని, మంథని ప్రాంతాల్లో పెద్దపులి సంచారం స్థానికులకు నిద్ర లేకుండా చేస్తోంది.

**బంధాలను చంపేశారు**
సైదాపూర్? మండలంలో ఓ బాలిక చనిపోగా కడుపు నొప్పితో ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోలీసులు మాత్రం విచారణలో తల్లిదండ్రులే బాలికకు పురుగు మందు తాగించి గొంతు నులిమి హత్య చేశారని తేలింది. పరువు హత్యగా ప్రచారం జరగ్గా ఈ ఏడాది ఉమ్మడి కరీంనగర్? జిల్లాలో రక్తం పంచుకుని పుట్టిన వారే కత్తులు నూరిన ఘటనలు మైండ్?కు తడుతున్నాయి. తల్లిని కుమారుడు, అన్నను తమ్ముడు,



భార్యను భర్త ఇలా బంధుత్వాల నడుమ రక్తపు మరకలు అనేవి చిచ్చు రేపాయి.

**కోతి పంచాయతీ**
రాష్ట్రంలో ఎక్కడైనా ఈ కోతుల పంచాయతీ ఉన్నదే. కానీ ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కోతుల బెడద తీర్చిన వారికే ఓటు అని పలు గ్రామాల్లో ప్రజలు తేల్చడం సామాజిక మాధ్యమాల్లో వైరల్? అయింది. ఉమ్మడి జిల్లాలో పలువురు అభ్యర్థులు కోతులను పట్టిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా కొందరైతే ఏకంగా కొండముచ్చు వేషధారణతో ఓట్లను అభ్యర్థించారు. ఎన్నికలు ముగిశాక పలువురు కోతులను పట్టించి ఊరికి దూరంగా విడిచిపెట్టారు.

**ఆదుకోండి సారూ**
గల్ఫ్? దేశాలకు వెళ్లినవారు ఏజెంట్ల మోసాలు, సైబర్? నేరాలు వల, వేతన సమస్యలు వంటి ఘటనలు వెలుగు చూశాయి. పలువురు యువకులు సామాజిక మాధ్యమాల ద్వారా తమను స్వగ్రామాలకు రప్పించాలని వేడుకున్నారు. వేములవాడ రూరల్? మండలం





నమిలిగుండుపల్లికి చెందిన వంశీ తాను దుబాయిలో చిక్కుకున్నానని ఇంటికి రప్పించాలంటూ మాజీ మంత్రిని కేటీఆర్?ను వేడుకున్న వీడియో సోషల్? మీడియాలో చక్కర్లు కొట్టింది.

**ర్యాగింగ్ కలకలం**
కొండగట్టు జేఎన్?టీయూలో ఇద్దరు విద్యార్థుల మాక్? వెడ్డింగ్? వీడియో పలు మాధ్యమాల్లో ప్రసారం అయింది. కళాశాల యాజమాన్యం విచారణ జరిగింది. అది ర్యాగింగ్ కాదని తేల్చినా రాష్ట్రంలో చర్చకు తెర లేపింది.

**ఓట్ల లెక్కింపు వేళ ఫైరింగ్**
వెల్గటూరు మండలం పైడితల్లిలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు గాలిలోకి కాల్పులు జరపడం సంచలనంగా మారింది. రెండు వర్గాల నడుమ గొడవ జరగడంతో పోలీసులు కాల్పులు జరిపే పరిస్థితి తలెత్తింది. ఈ ఘటనతో జగిత్యాల జిల్లా వార్తల్లో నిలిచింది.

**బిడ్డ గెలిచింది**
కోరుట్ల మండలం తిమ్మాయపల్లి పంచాయతీ ఎన్నికల్లో కుమార్తె సుమలత తల్లి గంగవ్వతో పోటీ పడటం సామాజిక మాధ్యమాల్లో విశేష ప్రచారం పొందింది. ఈ ఎన్నికల్లో కుమార్తె తల్లిపై గెలవడం చర్చనీయాంశం కాగా పంచాయతీ ఎన్నికలు జరిగినన్ని రోజులు ఈ అంశం ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచింది.

**అసూయకు చిన్నారి బలి**
కోరుట్లలో ఐదేళ్ల చిన్నారిని చిన్నమ్మే హత్య చేసిన ఘటన వైరల్? అయింది. తోటి కోడలిపై అసూయతో జులై నెలలో చిన్నారి గొంతుకోసి చిన్నమ్మ హత్య చేసింది. తనకు ఏమీ తెలియనట్లు విషాదంలో ఉన్న బంధువుల మధ్యే కూర్చుంది. పోలీసుల విచారణలో నేరాన్ని అంగీకరించింది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# తెలుగు రాష్ట్రాల్లో వైకుంఠ ఏకాదశి సందడి

- **తిరుమల శ్రీవారి సేవలో సీఎం రేవంత్ రెడ్డి**

**టి మీడియా ,డిసెంబర్ 30, హైదరాబాద్ బ్యూరో :**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాల్లో సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు శ్రీమహా విష్ణువు దర్శనానికి తరలివస్తున్నారు. ఉత్తర ద్వార దర్శనాలుచేసుకుంటున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామునే ఉత్తర ద్వారాన్ని తెరిచారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకుంటున్నారు. యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, విజయవాడ కనకదుర్గ ఆలయానికి భక్తులు పోటెత్తారు.భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం వేడుక ప్రారంభమైంది. ఉత్తర ద్వార దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. గరుడ వాహనంపై శ్రీరామచంద్రస్వామి వారు, గజ వాహనంపై సీతమ్మ, హనుమత్ వాహనంపై లక్ష్మణ స్వామి దర్శనమిచ్చారు.



**తిరుమలలో ఘనంగా శ్రీవారి దర్శనం**
తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్వామివారికి అర్చకులు పూజా కైంకర్యాలు ఏకాంతంగా నిర్వహించారు. అనంతరం మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటలకు వైకుంఠద్వారాలు తెరచుకున్నాయి. మొదట వీఐపీలు, ఉదయం 6 గంటల నుంచి సామాన్యులకు వైకుంఠద్వార దర్శనాన్ని తితిదే ప్రారంభిస్తోంది. జనవరి 8న రాత్రి 12 గంటల వరకు, పది రోజుల పాటు ఈ దర్శనం కల్పిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు తిరుమలకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

**తిరుమలలో తెలంగాణ ముఖ్యమంత్రి**
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమలలో వైకుంఠద్వార దర్శనాలు సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల నుంచి ప్రారంభమయ్యాయి. రేవంత్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ఉత్తర ద్వారం గుండా బయటకు వచ్చారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన ఆయనకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనాలిచ్చారు.

**శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సినీనటుడు చిరంజీవి, ఆయన కుటుంబ సభ్యులు, భారత్ బయోటెక్ ఎండీ కృష్ణ ఎల్లా, తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్లా, సినీనటుడు నారా రోహిత్ దంపతులు, క్రికెటర్ తిలక్ వర్మ, సినీ నిర్మాత డీవీవీ దానయ్య తదితరులు దర్శించుకున్నారు.

**అసలు ఉత్తర ద్వార దర్శనం అంటే**
వైకుంఠ ఏకాదశి వస్తోందంటే భక్తులకు మొదటగా గుర్తుకు వచ్చేది ఉత్తర ద్వార దర్శనమే. వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేకించి ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకుంటే మోక్షం ప్రాప్తిస్తుందని తీర్థజనుల విశ్వాసం. దీని విశిష్టత ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**మధుకైటభులకు శాప విమోచనం**
క్షీర సాగరంలో శేష తల్పంపై శయనించిన శ్రీమహా విష్ణువును దర్శించుకునేందుకు ముక్కోటి దేవతలంతా ఈ ఏకాదశి నాడు వైకుంఠానికి చేరుకుంటారు. అందుకే దీనిని ముక్కోటి ఏకాదశి అని కూడా వ్యవహరిస్తారు. వైకుంఠంలో ఏకాదశి పర్వదినాన విష్ణుమూర్తిని దర్శించుకోవడమే ప్రధాన ఘట్టం కావడంతో వైకుంఠ ఏకాదశి అన్న మరో నామాంతరమూ దీనికి ఉంది. ఇదే రోజున మధుకైటభులు అనే రాక్షసులు మహావిష్ణువును వైకుంఠంలో దర్శించుకోవడం వల్ల వారికి శాప విమోచనం కలిగిందని పురాణాలు వెల్లడిస్తున్నాయి.

**దర్శించుకుంటే మీకు కూడా మోక్షం**
ఇక నుంచి ఎవరైతే ఆ వైకుంఠ ద్వారాన్ని పోలిన ఉత్తర ద్వారంలో విష్ణువును దర్శిస్తారో వారందరికీ తమలాగే మోక్షం కలగాలని మధుకైటభులు కోరుకోవడం వల్ల ఉత్తర ద్వార దర్శనానికి ఇంతటి ప్రాశస్త్యం ఏర్పడింది. తనను దర్శించుకునే భక్తులను అనుగ్రహించేందుకు ముక్కోటి దేవతలతో కలిసి విష్ణుమూర్తి వైకుంఠ ఏకాదశినాడు భువికి చేరుకుంటాడని ప్రతీతి.

# సూపర్ సిక్స్ పథకాలు సూపర్‌హిట్‌గా నిలిచాయి

- **సీఎం చంద్రబాబు**

**టీ మీడియా ,డిసెంబర్ 30, అమరావతి :**
ఏపీలో ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభమైన స్త్రీశక్తి పథకం ద్వారా 3.25 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. దీనికి గాను 1,144 కోట్లు ఖర్చయింది. దాదాపు 204 అన్న క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల భోజనాలు అందాయని తెలిపారు. కూటమి సర్కారు 2025 సంవత్సరంలో అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్‌హిట్‌గా నిలిచాయనీ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా ఇప్పటికే 50,000 కోట్లకు పైగా ఖర్చు చేశామని సీఎం చంద్రబాబు మంత్రివర్గంలో 2025 పాలనలో ముఖ్యాంశాలను స్వయంగా తెలియజేశారు.



**కూటమి సాధించిన విజయాలే**
2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వ విజయాలను అమరావతి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం ముగిశాక సహచర మంత్రులతో పంచుకున్నారు. విశాఖలో ఐటీ హబ్, గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్లు టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన, క్వాంటం వ్యాలీకి తొలిఅడుగు, అమరావతి పనులు వేగవంతం తదితరాలన్నీ కూటమి విజయాలే అని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు చెల్లించామని సీఎం వివరించారు.

**పెనుమార్పులకు నాంది పలికాం**
మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. 5,757 కానిస్టేబుళ్ల నియామకం పూర్తి చేశామని చెప్పారు. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసినట్లు వెల్లడించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్ అందించామన్నారు. పారదర్శకంగా

మిగతా 2లో..



# లోయలో పడిన బస్సు

## ఏడుగురు మృతి

**టి మీడియా ,డిసెంబర్ 30 , అల్మోరా :**
ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భికియాసైన్- వినాయక్ రోడ్డులో ద్వారహత్ నుంచి రామ్‌నగర్‌కు ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మహిళలు మొత్తం ఏడుగురు ప్రయాణికులు అక్కడిక్కడే మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న సిబ్బంది ఘటనాస్థలిలో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను

మిగతా 3లో..

# సంక్రాంతి సెలవుల్లో టోల్ గేట్ల నిలిపివేసే యోచన

3లో..

# బంగాల్‌కు దుశ్శాసనుడు వచ్చారు

- **మమతా కౌంటర్ ఎటాక్**

**టి మీడియా ,డిసెంబర్ 30 , బంకురా :**
బంగాల్? పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. బీజేపీ నేతలను మహాభారతంలోని దుర్యోధన, దుశ్శాసన లాంటి పౌరాణిక పాత్రలతో పోల్చారు. బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె ఏర్పాటు చేయడానికి తృణమూల్ ప్రభుత్వం భూమి ఇవ్వడం లేదన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను తిప్పికొట్టారు. సరిహద్దుల్లో కంచె నిర్మించేందుకు పెట్రాపోల్, అండాల్?లో తమ ప్రభుత్వం భూమిని కేటాయించిందని గుర్తు చేశారు. బంకురా జిల్లాలో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న మమతా బెనర్జీ, అమిత్ షా నిప్పులు చెరిగారు. శ”శకుని శిష్యుడైన దుశ్శాసనుడు సమాచారం సేకరించేందుకు బంగాల్?కు



వచ్చారు. ఎన్నికలు రాగానే దుశాసన, దుర్యోధనలు ఇద్దరు కనిపిస్తారు. ఈరోజు వచ్చి మమతా బెనర్జీ భూమి ఇవ్వట్లేదని వారు చెబుతున్నారు. మరి పెట్రాపోల్?, అండాల్?కు భూమిని ఎవరు ఇచ్చారు? 14 ఏళ్ల క్రితం ఇక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో ఒకసారి గుర్తు చేసుకోండి. ఈ సమయంలో బంకురాలో ఎంతో అభివృద్ధి జరిగింది. నీటి ఎద్దడిని అధిగమించాం. ఇంకా కేవలం బంగాల్? నుంచే ఆక్రమణదారులు వస్తున్నారని అన్నారు. మరి అదే నిజమైతే పహల్గాంలో దాడులు చేసింది మీరేనా? దిల్లీ ఉగ్రదాడి వెనుక ఎవరు ఉన్నారు?.”

**‘ఎస్ఐఆర్ వల్ల బంగాల్‌లో సుమారు 60మందికి పైగా మరణించారు**

“ఏఐ ఆధారంగా చేస్తున్న ఎస్?ఐఆర్? ప్రక్రియ ఒక పెద్ద మోసం. ఓటర్? జాబితాలో నుంచి నిజమైన ఒక్క ఓటర్?ను తొలగించినా ఎన్నికల సంఘాన్ని ముట్టడిస్తాం. ఎస్ఐఆర్

మిగతా 2లో..




# రహస్యంగా కోడికత్తుల తయారీ

- 2 వేల కోడి కత్తులు స్వాధీనం

**టీ మీడియా ,డిసెంబర్ 30, ఎన్టీఆర్ :**

సంక్రాంతి సమీపిస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల రహస్యంగా కత్తులు తయారవుతున్నాయి. బరుల్లో పందేలకు దిగే కోళ్లకు వీటిని కడతారు. కత్తులకు పదును పెట్టేందుకు చాలాచోట్ల గదులు అద్దెకు తీసుకుని యంత్రాలతో పనిచేస్తున్నారు. పెద్దసంఖ్యలో వీటికోసంఆర్డర్లువస్తున్నాయి. ఇటువంటి కేంద్రాలపై ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు బృందాలుగా విడిపోయి మొత్తం ఆరుచోట్ల దాడులు చేసి కత్తులు, యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసుల నమోదుకు స్థానిక పోలీసుస్టేషన్లలో నిందితులను అప్పగించారు.



**ఆర్డర్లపై రహస్యంగా తయారీ**

విస్సన్నపేటలో నడకుదురు సర్వేశ్వరరావు ఓ గదిని అద్దెకు తీసుకుని ఐదు యంత్రాలతో సంక్రాంతి కత్తులకు పదునుపెడుతున్నాడు. పోలీసులు ఇతడిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 1,600 కత్తులు, యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అతని నుంచి రూ.47,530 నగదును సీజ్ చేశారు. అంతేకాకుండా రెండో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని అంపాపురంలో విజయబాబు నుంచి 600 కత్తులు, ఓ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మైలవరంలో సుంకర కిశోర్ నుంచి దాదాపు 350 కత్తులు, ఒక యంత్రాన్ని, సుంకర నరేంద్ర నిరంజన్‌రావు నుంచి 70 కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నంలో వల్లభాపురం నాగరాజు నుంచి 300 కత్తులు, జి.కొండూరు మండలం చెవిటికల్లులో వెంకటనాగాచారి నుంచి 164 కత్తులు, ఒక యంత్రాన్ని దాడులలో సీజ్ చేశారు. కత్తులకు పదును పెడుతున్న వీరిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా ఏలూరు నూజివీడుతో పాటు ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేటలో కోడికత్తులు తయారవుతున్నట్లు తేలింది.వీటిని ఆర్డర్ల మేరకు నిందితులు కొనుగోలు చేసి కత్తులకు పదును పెట్టి అమ్ముతుంటారు. ఒకవేళ అలా కాని పక్షంలో ఎవరైనా కొనుగోలు చేసి తీసుకొస్తే పదునుపెట్టి ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో తయారీ కేంద్రాలపై పోలీసులు నిఘా పెట్టారు. త్వరలో వీటిపై దాడులు చేసే అవకాశం ఉంది.

**2,000 కోడి కత్తుల స్వాధీనం**

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని విస్సన్నపేటలో వికాస్ నగర్ వద్ద టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు చేశారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సుమారు 2,000 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె. గిరిబాబు తెలిపారు.

**వైఎస్సార్సీపీ హయాంలో**

కోడి పందేలపై హైకోర్టు ఆంక్షలున్నా పట్టించుకోకుండా కోస్తా జిల్లాల్లో పెద్దఎత్తున కోడి పందేల బరులు ఏర్పాటు చేశారు. కృష్ణా జిల్లాలోని గన్నవరం నియోజకవర్గంలో అంపాపురంలో జాతీయ రహదారి పక్కనే పందేల నిర్వహణ జాతరను తలపించింది. ముఖ్యంగా బరి చూట్టూ సీఎం జగన్ చిత్రాలతో బ్యానర్లు, వైఎస్సార్?సీపీ జెండాలతో నింపేశారు.ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కనుసన్నల్లో, ఆయన అనుచరుడి ఆధ్వర్యంలోనే ఈ బరిని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. క్యాసినో నిర్వాహకుడు చీకోటి ప్రవీణ్‌తోనూ ఈ వైఎస్సార్?సీపీ నాయకుడికి సంబంధాలు ఉన్నాయనీ, నెల రోజుల కిందట కలిసి వచ్చారని సమాచారం. పోలీసులు మాత్రం అంపాపురం వైపు చూడటానికి సాహసించడం లేదు.అంపాపురం బరిలో తొలిరోజే కనీసం రూ. 10-15 కోట్ల రూపాయల మేరకు పందేలు నడిచినట్లు అంచనా వేస్తున్నారు. వీఐపీ, వీవీఐపీల కోసం ఏసీ శిబిరాలను ఏర్పాటు చేసి వాళ్ల దగ్గరకే మద్యం, ఆహారం వంటివి అందిస్తున్నారు. వీఐపీల బరిలో తొలి పోటికే నిర్వాహకులు రూ.5 లక్షలను పెట్టగా, పందెం రాయుళ్లు రూ.15 లక్షల వరకు కాశారు. అక్కడి నుంచి ప్రతి పోటీకీ కనీసం రూ.20 లక్షల వరకు పందేలు జరిగాయి.ఒక్క అంపాపురం బరిలోనే తొలిరోజు 20కి పైగా పోటీలు జరగ్గా, సుమారు రూ.4 కోట్ల వరకు పందేలు కాసినట్లు తెలుస్తోంది. ప్రధాన బరులతో పాటుగా 15 నుంచి 20 చిన్న కోడి పందేల బరులు ఏర్పాటు చేశారు. వాటిలోనూ లక్షల రూపాయల్లో పందేలు సాగాయి. ఈ బరిలో రాత్రి సమయంలో ప్రత్యేకంగా బుల్లెట్ కోడి పందేల కోసం ఏర్పాటు చేశారు.




# మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయాలి

**టీ మీడియా, డిసెంబర్ 30 ,కుమ్రంభీం ఆసిఫాబాద్::**

జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.త్రివేణి, రాజేందర్ మాట్లాడుతూ%ౌ% మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన వేతనాలు (ఫిబ్రవరి%-%నవంబర్ 8 నెలలు), కోడిగుడ్ల బిల్లులు (జూలై%-%నవంబర్ 5 నెలలు), మెస్ చార్జీలు (అక్టోబర్%-%నవంబర్ 2 నెలలు) పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.వేతనాలు రాక అప్పుల ఊబిలో చిక్కుకుని, షావుకార్ల వద్ద అప్పులు చేసి పిల్లలకు భోజనం వండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒక కోడిగుడ్డు ధర రూ.8%-%9 వరకు ఉండగా ప్రభుత్వం కేవలం రూ.6 మాత్రమే ఇస్తోందని కోడిగుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలి లేదా ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కౌటాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన కార్మికులను అకారణంగా తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ లేకుండా, కేవలం ఆరోపణల ఆధారంగా కార్మికులను విధుల నుంచి తొలగించడం సరికాదని తెలిపారు. సంబంధిత ఉపాధ్యాయుడిపై తగిన చర్యలు తీసుకుని, తొలగించిన కార్మికులను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెలిశాల కృష్ణమాచారి, జిల్లా కార్యదర్శి పాగిడి పాయతో పాటు రూప మడావి, చంద్రకళ, స్రవంతి, అనసూయ, ప్రణీత, బాగుబాయి, లక్ష్మి, ఊర్మిళ, శ్యామల, సమత తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

- టు టౌన్ సీఐ

**టీ మీడియా,డిసెంబర్ 30, రామగుండం క్రైమ్:**



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు మంగళవారం సీఐ ఎన్.ప్రసాద్ రావు కీలక సూచనలు చేశారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం నిషేధమని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే మైనర్లతో పాటు వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ట్రిబుల్ రైడింగ్, అధిక శబ్దం చేసే సైలెన్సర్లతో వాహనాలు నడపడం నిషేధమని, అలాంటి వాహనాలను సీజ్ చేస్తామని చెప్పారు. గుంపులుగా రోడ్లపైకి వచ్చి కేకలు వేయడం, వాహన ర్యాలీలు, డీజే సౌండ్ సిస్టమ్స్, భయాందోళన కలిగించే క్రాకర్స్ నిషేధమని తెలిపారు.సాయంత్రం నుంచి వివిధ కూడళ్లలో వాహన తనిఖీలు చేపడతామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలు రోడ్లపై కాకుండా ఇంట్లోనే కుటుంబ సభ్యులతో శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# డంపింగ్ యార్డ్ ను తొలగించాలని ధర్నా

**కార్యాలయం ముందు చెత్త వేసి నిరసన వ్యక్తం**

**టీ మీడియా, డిసెంబర్ 30 ,చిట్యాల:**

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెంలో నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్ ను వెంటనే అక్కడినుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆ వార్డుకు చెందిన అఖిలపక్ష నాయకులు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు చెత్త పోసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గత ఎన్నో రోజులుగా శివనేనిగూడెంలో నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్ వల్ల వచ్చే దుర్వాసన, కలుషితమైన పొగ, బూడిద, ఇతర కాలుష్యకారక వస్తువుల వల్ల స్థానికంగా ప్రజలు నివాసం ఉండలేని పరిస్థితి ఉందని వృద్ధులు, చిన్న పిల్లలు శ్వాసకోశ వ్యాధులకు గురై ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డ్ ను అక్కడి నుండి తొలగించాలని జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్ లకు వినతి పత్రం అందించినప్పటికీ వారెవరు స్పందించడం లేదని ఆరోపించారు. డంపింగ్ యార్డ్ ను వెంటనే అక్కడి నుండి తీసివేయకపోతే అక్కడ ఉన్న చెత్త మొత్తం మున్సిపల్ కార్యాలయం ముందు పోసి తగలబెడతామని వారు హెచ్చరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను మాట్లాడుతూ ఈ విషయాన్ని నల్గొండ ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని రెండు మూడు రోజుల్లో ఆయన డంపింగ్ యార్డ్ ను పరిశీలించి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోనున్నారని అప్పటివరకు ఓపిక పట్టాలని చెప్పడంతో వారు శాంతించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు రుద్రవరం లింగస్వామి, రుద్రవరం సునీల్, బొబ్బలి సుధాకర్ రెడ్డి, రుద్రవరం యాదయ్య, రుద్రవరం నరేష్, నాగిళ్ల స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**టీ మీడియా, డిసెంబర్ 30 ,కామారెడ్డి:**



కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని మౌనిక ఫర్టిలైజర్ షాప్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాప్‌లోని ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని షాప్ నిర్వాహకులను ఆదేశించారు. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, తహసిల్దార్ రేణుక , %ూజుఉ% రాజలింగం, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ముక్కోటి వైకుంఠ ఏకాదశి

- ఉత్తర ద్వారా దర్శనం


**టీ మీడియా ,డిసెంబర్ 30, పెబ్బేరు :**



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోనీవేణుగోపాల స్వామి ఆలయాలలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా స్వార్ధదర్శన్నాని భక్తిశ్రద్ధలతో భక్తులు దర్శించుకున్నారు పెబ్బేరు లోని వేణుగోపాలస్వామి ఆలయంలో వేణుగోపాలస్వామి ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి వారికి అమృతాభిషేకం ప్రత్యేక అలంకరణ తో పూజలు స్వామివారికి పల్లకి సేవ వైకుంఠ ద్వార దర్శనం అనంతరం స్వామి వారికి పుష్పార్చన తులశార్చన కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ ఆవరణలో హిందూ జాగృతం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం లింగాష్టకం కాలభైరవాష్టకం లను పాటించడం అనంతరం భవద్గీత పారాయణం చేయడం జరిగింది. వక్తలచే ముక్కోటి వైకుంఠ ఏకాదశి విశిష్టతను భక్తులకు వైకుంఠ ఏకాదశి హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన ఏకాదశి ఇది ముఖ్యంగా శ్రీ మహావిష్ణువు ఆరాధనకు అంకితం ఈ రోజు ఉపవాసం జపం ధ్యానం పూజలు చేయడం ద్వారా పాపాలు తొలగిపోతాయని మోక్షప్రాప్తి కలుగుతుందని విశ్వాసం ఉంది ముఖ్యంగా వైష్ణవ సంప్రదాయంలో ఈ ఏకాదశికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందనీ వివరించారు సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యక్రమాలు స్వామికి పల్లకి సేవ నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు నిర్వహించారు కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ, భూమి పరిరక్షణ సమితి సభ్యులు షిరిడి సేవా సమితి సభ్యులు అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు శివ మారుతి ఆలయ కమిటీ సభ్యులు రామలింగేశ్వర ఆలయ సేవా సమితి సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు పోలీసుల హెచ్చరిక

**టీ మీడియా, డిసెంబర్ 30,చిన్నంబావి:**



చిన్నంబా వి మండలంలో నూతన సంవత్సర వేడుకలు శాంతి యుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు మంగళవారం ఎస్ ఐ ఎ.నాగరాజు, కీలక సూచనలు జారీ చేశారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఉండేందుకు ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం నిషేధమని, మైనర్లు వాహనాలు నడిపితే మైనర్లతో పాటు వాహన యజమానులపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని, ట్రిబుల్ రైడింగ్, అధిక శబ్దం చేసే సైలెన్సర్లతో వాహనాలు నడపడం నిషేధమని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, లు అతి వేగంగా వాహనాలు నడపడం, అలాంటి వాహనాలను సీజ్ చేస్తామని చెప్పారు. గుంపులుగా రోడ్లపైకి వచ్చి కేకలు వేయడం, వాహన ర్యాలీలు, డీజే సౌండ్ సిస్టమ్స్, భయాందోళన కలిగించే క్రాకర్స్ నిషేధమని తెలిపారు.సాయంత్రం నుంచి వివిధ కూడళ్లలో వాహన తనిఖీలు చేపడతామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలు రోడ్లపై కాకుండా ఇంట్లోనే కుటుంబ సభ్యులతో శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్‌హిట్‌గా నిలిచాయి

(మొదటిపేజీ తరువాయి..)

ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించడం సహా విద్యావ్యవస్థలో పెనుమార్పులకు నాంది పలికామని గుర్తుచేశారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించామని వివరించారు. రాష్ట్రమంతా ఒకే రోజు 13,326 గ్రామసభలు నిర్వహించి 3,000 పనులకు శ్రీకారం చుట్టామని సీఎం తెలిపారు.

**గ్రామాలకు 4జీ నెట్‌వర్క్**

అడవితల్లి బాటలో తండాలకు రోడ్లు నిర్మిస్తున్నామని శివారు గ్రామాలకు 4జీ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కుంకీ ఏనుగులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. అమరజీవి జలధార పేరుతో 1.21 కోట్ల మందికి దాహార్తి తీర్చేలా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు రూ.3,050 కోట్లతో ప్రాజెక్టు రూపొందిస్తున్నట్లు సీఎం తెలియజేశారు.

**రైతుల ఖాతాల్లో 6,310 కోట్లు జమ**

అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,310 కోట్లను జమ చేసినట్లు చంద్రబాబు తెలిపారు. మార్కెట్ జోక్యం ద్వారా పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పలు పంటల కొనుగోలు చేశామని గుర్తు చేశారు. రికార్డు స్థాయిలో 8,120 కోట్లతో 34.23 లక్షల టన్నుల ధాన్యం సేకరించి 24 గంటల్లో నగదు జమ చేశామని పేర్కొన్నారు. దీపం పథకం కింద రూ.2,684 కోట్లతో 2 కోట్ల ఉచిత సిలిండర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. మత్స్యకార భరోసా ద్వారా ఏడాదికి 20,000 చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు, ఆటోడ్రైవర్ల సేవలో ఏడాదికి 15,000 చొప్పున 2.90 లక్షల మందికి రూ. 436 కోట్లును అందించినట్లు సీఎం వివరించారు.

**మగ్గాలకు 200 యూనిట్లు సరఫరా**

నేతన్నలకు ఉచిత విద్యుత్తు పథకం కింద మరమగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్లు సరఫరా చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేశామన్నారు. మొత్తం రూ.1000 కోట్ల వ్యయంతో రహదారులకు మరమ్మతులు చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో నేరాల రేటు తగ్గిందని వెల్లడించారు. ఈగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు ద్వారా గంజాయి, మాదకద్రవ్యాల సరఫరా అరికట్టామని స్పష్టం చేశారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి మూడు రీజియన్ల ద్వారా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు.

**పూర్వోదయలో ఏపీకి చోటు**

పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు దక్కిందని చంద్రబాబు తెలిపారు. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ పనులు జరుగుతున్నాయని సీఎం వివరించారు. కేంద్రంతో సమన్వయం ద్వారా 90 పథకాల్ని పునరుద్ధరించామని గుర్తు చేశారు. సెమీకండక్టర్ పరిశ్రమల ఏర్పాటుతో పాటు కేంద్రం నుంచి స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,440 కోట్లు ఊతం లభించిందని చెప్పారు.దాదాపు లక్ష కోట్ల విలువైన జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్, బీసీలకు రూ. 20,000 చొప్పున అదనపు సాయాన్ని అందిస్తున్నట్లు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వివరించారు.

## బంగాల్‌కు దుశ్శాసనుడు వచ్చారు

(మొదటిపేజీ తరువాయి..)

వల్ల బంగాల్‌లో సుమారు 60మందికి పైగా మరణించారు. పత్రాలు వెరిఫికేషన్? పేరిట వృద్ధులను కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. ఇలాంటి వేధింపులను బంగాల్ ప్రజలు సహించరు. బంగాల్?లో అధికారంలో వచ్చేందుకు బీజేపీని ప్రజలు అనుమతించరు. ఎన్నికల సమయంలో వారు బంగారు బంగాల్? చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇతర రాష్ట్రాల్లో బంగాలీ మాట్లాడుతుంటే దాడులు చేస్తున్నారు." అని మమతా బెనర్జీ ఆరోపించారు. 14 సంవత్సరాలుగా భయానికి, అవినీతికి పశ్చిమ బెంగాల్ గుర్తింపుగా మారిందన్న అమిత్‌షా వ్యాఖ్యలను మమతా తప్పుబట్టారు. 14 ఏళ్లలో బంగాల్‌లో నీటి సంక్షోభాన్ని పరిష్కారం చూపడంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.2026 ఎన్నికల్లో గెలిచి బంగాల్?లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న అమిత్ షా వ్యాఖ్యలపై అధికార టీఎంసీ తీవ్రంగా మండిపడింది. మూడింట రెండొంతుల మెజారిటీతో అధికారంలోకి వస్తామని నిరాధార ఆరోపణలు, అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ కనీసం 50 సీట్ల మార్కును సైతం దాటదని టీఎంసీ సీనియర్ నేత బ్రత్య బసు జోస్యం చెప్పారు. షా పర్యటకుడిలా బంగాల్?కు వస్తూనే ఉంటారని, ఇలాంటి పర్యటనల వల్ల ఎలాంటి లాభం లేదని తెలిపారు.అంతకుముందు కోల్?కతాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసంగించిన షా, మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో మూడింట రెండొంతుల మెజారిటీతో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని, అక్రమ వలసదారులను బంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు.

# బోరు బావికి మరమ్మతులు

**టీ మీడియా, డిసెంబర్ 30,చిన్నంబావి:**



చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా చెన్నకేశవ స్వామి, టెంపుల్ లో బోరు చెడిపోవడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు నూతన గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, దృష్టికి తీసుకురావడం జరిగింది. తక్షణమే స్పందించిన సర్పంచ్ మద్దూరి శంకర్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, అధ్వర్యంలో బోరు మోటర్ ను తొలగించడం జరిగింది. అదేవిధంగా బోరు మోటర్ పూర్తిగా కాలిపోవడంతో, కొత్త మోటర్ వెయ్యాలని మెకానిక్ తెలియజేయడం జరిగింది. తక్షణమే కొత్త మోటర్ తెప్పించి వేయించారు. ప్రజల అవసరాల నిమిత్తము కొత్త మోటర్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పారిశుధ్య కార్మికులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జబ్బుల బారిన విద్యార్థులు..

- హెల్త్ క్యాంపులు పెట్టాలి

**టీ మీడియా, డిసెంబర్ 30 ,ఆత్మకూరు:**



వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు పలు రకాల జబ్బుల బారిన పడుతున్నారని హెల్త్ క్యాంపులో ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కుతుబ్ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో ఎస్సీ బీసీ ప్రభుత్వ హాస్టల్లను సందర్శించు మాట్లాడుతూ. ఈ ఏడాది అధిక వర్షాలు, అధికచలి, అధికమంచు వాతావరణం ఏర్పడిందన్నారు. హాస్టల్లో వాతావరణ కూడా పరిశుభ్రంగా లేదని దోమలు కూడా ఉన్నాయన్నారు. విద్యార్థులు జలుబు దగ్గు డెంగ్యూ మలేరియా తదితర జబ్బులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో అమరచింత లో డెంగు వ్యాధితో విద్యార్థి మరణించారని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలలు కళాశాలలు హాస్టల్లో సీజనల్ వ్యాధుల కు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి వైద్యం అందించాలన్నారు. లేదంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు హాస్టల్లో వద్ద ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ నేతలు క్రాంతి రాజు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన మాజీ ఎంపీపీ

**టీ మీడియా, డిసెంబర్ 30,చిన్నంబావి:**



చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామానికి చెందిన జల్లి పెద్ద మద్దిలేటి కొంత కాలంగా అనారోగ్య%శ%తో బాధపడుతూ సోమవారం రాత్రి 10 గంటల సమయంలో తుది శ్వాస వదిలారు. చికిత్స నిమిత్తం కర్నూల్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి,లు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతపగ సుధాకర్, కావాలి భరత్, జల్లి తిరుపతి, జగ్గారి భగవంత్ రెడ్డి, ఆటో నాగేష్, వెంకటేష్, పసుల రవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థిని మృతి

**టీ మీడియా, డిసెంబర్ 30 ,అబ్దుల్లాపూర్ మెట్:**



రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థిని మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దిల్ సుఖ నగర్ చెందిన హంస లేక (22) బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ సీఈసీ చదువుతుంది.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం, బాటసింగారంలోని అన్నమాచార్య కాలేజీలో హంస లేక కు సెంటర్ పడడంతో ఉదయం దిల్ సుఖ నగర్ నుంచి హంస లేక మరో యువకుడు ద్విచక్ర వాహనంపై బాటసింగారంలోని అన్నమాచార్య కాలేజీకి బయలుదేరాగా మార్గ మధ్యలో మౌంట్ ఒపేరా వద్ద వాహనాన్ని మరో యాక్టివా ఢీకొట్టడంతో బండి పైన ఉన్న యువతి లారీ చక్రాల కింద పడి హంసలేక అక్కడికక్కడే మృతి చెందింది.యువకుడు ఎగిరి ఫుట్ పాత్ పడిపోగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు యువకుడిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా హంస లేక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని అబ్దుల్లాపూర్ మెట్ ఇన్ స్పెక్టర్ వి. అశోక్ రెడ్డి తెలిపారు.

# సంక్రాంతి సెలవుల్లో టోల్ గేట్ల నిలిపివేసే యోచన

- మంత్రి కోమటిరెడ్డి

**టి మీడియా ,డిసెంబర్ 30, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై సంక్రాంతి పండగ రోజుల్లో టోల్ గేట్ల నిర్వహణను నిలిపివేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇందులో భాగంగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ)కు లేఖ రాయాలని నిర్ణయం తీసుకుంది.




**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాయాలని నిర్ణయం**

ప్రతీ సంవత్సరం సంక్రాంతి పండగ సమయంలో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై టోల్‌ప్లాజాల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. ప్రస్తుతం ఫ్లై ఓవర్లు, వంతెనలు, అండర్‌పాస్‌లు, సర్వీసు రోడ్ల పనులు జరుగుతుండటంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రం అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 3, 4 రోజుల పాటు టోల్ గేట్ల నిర్వహణను ఆపాలని రాష్ట్రం ప్రభుత్వం అనుకుంటోంది. దీనిపై కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాయాలని కోమటిరెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష**

సంక్రాంతి పండుగకి సొంతూళ్లకు వెళ్లే వారికి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. గత అనుభవాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ - విజయవాడ హైవే పై జనవరి 8 నుండి వాహన రద్దీ ఎక్కువ ఉంటుందని, ఈ సమయంలో రోజుకు సుమారు లక్ష వాహనాల ప్రయాణం సాగుతుందని, దీనిపై అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సంక్రాంతి పండుగ సమయంలో నేషనల్ హైవేలపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సచివాలయంలో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

**భారీ యంత్రాలతో చేసే పనులు చేయొద్దు**

రేపు తాను తూప్రాన్ పేట్, అబ్దుల్లాపూర్ మెట్ ప్రాంతాల్లో ఫీల్డ్ విజిట్ చేస్తానని అధికారుల చర్యలను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. ప్రధానంగా ఎల్బీనగర్ నుంచి వనస్థలిపురం, పనామా గోడౌన్, హయత్ నగర్, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి ప్రాంతాల్లో వేలాది వాహనాల రద్దీ ఏర్పడుతుందని, ఆయా ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లో ట్రాఫిక్ ఆగడానికి వీల్లేదన్నారు. పండుగ రద్దీ ఉన్న రోజుల్లో లేన్‌లు మూసే పనులు, భారీ యంత్రాలతో చేసే పనులు చేయొద్దన్నారు. అత్యవసరంగా చేయాల్సిన పనులు ట్రాఫిక్ తక్కువగా ఉండే రాత్రి వేళల్లో మాత్రమే చేయాలన్నారు. పండుగ మొదలుకానున్న తేదీకి ముందే రోడ్లపై ఉన్న మట్టి, నిర్మాణ సామగ్రి, యంత్రాలు పూర్తిగా తొలగించాలన్నారు. అన్ని రహదారి లేన్‌లు వాహనాల రాకపోకలకు పూర్తిగా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

**అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలి**

రోడ్డు పనులు జరుగుతున్న ప్రతి చోట పగలు, రాత్రి స్పష్టంగా కనిపించే ట్రాఫిక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. హై-విజిబిలిటీ కోన్లు, బారికేడ్లు ఏర్పాటు చేసి పనులు జరిగే ప్రాంతం, ట్రాఫిక్ వెళ్లే దారి స్పష్టంగా చూపాలని సూచించారు. ఎక్కడా ట్రాఫిక్‌కు అయోమయం కలిగించే ఏర్పాట్లు ఉండకూడదన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లు, టోల్ ప్లాజాలు, కీలక ప్రాంతాల్లో అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలన్నారు. ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణ అంశాల్లో స్థానిక ట్రాఫిక్ పోలీసులతో నిరంతరం సమన్వయం పాటించాలని, అన్ని సంబంధిత శాఖలు పోలీసుల సూచనలను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు.

**అంబులెన్సులు 24 గంటలు అందుబాటులో ఉంచాలి**

రోడ్డు పనుల్లో ఉన్న సిబ్బంది అందరూ ప్రతిబింబించే జాకెట్లు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. రాత్రి సమయంలో జంక్షన్లు, వర్క్ జోన్‌ల వద్ద తగినంత వెలుతురు ఏర్పాటు చేయాలన్నారు. బారికేడ్లు, ట్రాఫిక్ ఐలాండ్‌లపై రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. రూట్ పేట్రోల్ వాహనాలు, క్రేన్లు, అంబులెన్సులు 24 గంటలు అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని రహదారి ఘటనలను ప్రత్యేక ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షించాలని, టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగకుండా సజావుగా వెళ్లేలా అదనపు బృందాలను మోహరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# గోవా నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్

- యువతిని అరెస్ట్ చేసిన పోలీసులు

**టి మీడియా ,డిసెంబర్ 30, హైదరాబాద్ బ్యూరో :**



కొత్త సంవత్సర వేడుకలకు ఇంకా ఒక్క రోజు మాత్రమే సమయం ఉంది. ఇప్పుడే వీలైనంత మత్తు పదార్థాలను రవాణా చేయాలని స్మగ్లర్లు చూస్తున్నారు. ఈ తరుణంలో హైదరాబాద్ నగరంలో మాదకద్రవ్యాల కట్టడికి పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా డ్రగ్స్ పెడ్లర్లు కొత్తదారుల్లో సరఫరా కొనసాగిస్తున్నారు. తాజాగా గోవా నుంచి హైదరాబాద్‌కు భారీగా డ్రగ్స్ తీసుకొస్తున్న ఓ యువతిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితు రాలిని బంజారాహిల్స్‌కు చెందిన హస్సాగా గుర్తించారు. గత ఏడాది డిసెంబరులో గోవా వెళ్లిన ఆమె అక్కడ మొదటిసారి ఎండీఎంఏ రుచి చూసింది. ఆ తరువాత మాదకద్రవ్యాలకు బానిసగా మారింది.

**హైదరాబాద్ యువతకు విక్రయం** కేవలం వినియోగదారురాలిగానే కాకుండా, తక్కువ టైంలో అధిక నగదు సంపాదించాలనే అత్యాశతో డ్రగ్స్ పెడ్లర్‌గా మారినట్లు పోలీసులు తెలిపారు. గోవాలో నైజీరియన్ డ్రగ్ మాఫియాతో ఆమె సంబంధాలు ఏర్పచుకున్నట్లు విచారణలో తేలింది. వారి వద్ద నుంచి తక్కువ ధరకు ఎండీఎంఏ, ఎల్?ఎస్?డీ వంటి ఖరీదైన డ్రగ్స్‌ను కొనుగోలు చేస్తుంది. అనంతరం హైదరాబాద్ తీసుకొచ్చి ఇక్కడున్న యువతకు అమ్ముతున్నట్లు గుర్తించారు.ఇటీవల బెయిల్‌పై విడుదల : ఈ సంవత్సరం మార్చి నుంచి ఆమె పలు మార్లు గోవాకు వెళ్లి డ్రగ్స్ తీసుకువచ్చినట్లు పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ నెల 26న మాపూసా, సియోలిమ్ ప్రాంతాల్లో ఆమె డ్రగ్స్ డీల్స్ చేసినట్లు దర్యాప్తులో తెలింది. హస్సా గతంలో కూడా గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఎన్?డీపీఎస్? యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఆ కేసులో జైలుకు వెళ్లిన యువతి ఇటీవల బెయిల్‌పై బయటకు వచ్చింది.త్వరలోనే మిగిలిన నిందితులను పట్టుకుంటాం : జైలు నుంచి వచ్చిన తరువాత కూడా పద్ధతి మార్చుకోకుండా మరింత పకడ్బందీగా హైదరాబాద్ నగరానికి చెందిన మరికొందరు సహచరులతో కలిసి డ్రగ్స్ దందా కొనసాగిస్తుండగా పోలీసులు మాటు వేసి పట్టుకున్నారు. హైదరాబాద్?లో ఆమె ఎవరెవరికి డ్రగ్స్ అమ్ముతోంది? ఈ ముఠాలో ఇంకా ఎంత మంది సభ్యులు ఉన్నారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ గొలుసుకట్టు నెట్‌వర్క్‌లో ఉన్న మిగిలిన నిందితులను కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.తెలంగాణ ఈగల్ బృందానికి సమాచారం ఇవ్వండి : మీ స్నేహితులో, మీ బంధువుల పిల్లలో, చుట్టు పక్కల వారో డ్రగ్స్?కు అలవాటు పడినా, విక్రయాలు చేస్తున్నా, ఏం సందేహించకుండా తెలంగాణ ఈగల్ బృందానికి సమాచారాన్ని అందజేయండి. తెలంగాణ సహాయ్, షీల్డ్? పేరుతో ఈ వెబ్?సైట్ ఉంటుంది. దీని ద్వారా డ్రగ్స్? వాడుతున్న లేక విక్రయాలు జరుపుతున్న వారి సమాచారాన్ని తెలియజేయవచ్చు. దాంతో మాదక ద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేయవచ్చు. అందుకు ఈ రెండు వెబ్?సైట్లు ఎంతగానో ఉపయోగపడతాయి.

## తెలంగాణలో పెరిగిన నమ్మక ద్రోహం కేసులు

**టీ మీడియా ,డిసెంబర్ 30, హైదరాబాద్:**



తెలంగాణ రాష్ట్రంలో నమ్మక ద్రోహం కేసులు 23 శాతం పెరిగాయని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు. 2025 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో నేరాలు 2.33 శాతం తగ్గాయని తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం నమోదైన 234158 కేసులతో పోలిస్తే, 2025లో మొత్తం 228695 కేసులు నమోదయ్యాయి.మావోయిస్టు కార్యకలాపాలు, ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా అదుపులో ఉన్నాయని సూచించారు. ఈ సంవత్సరంలో తెలంగాణ పోలీసుల ముందు 504 మంది మావోయిస్టులు లొంగిపోయారని చెప్పారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల రేటు 5.68 శాతం పెరిగినప్పటికీ, రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య 7.9 శాతం తగ్గిందని తెలిపారు. రాష్ట్రంలో సైబర్ నేరాలు 3 శాతం తగ్గాయి, ఆర్థిక నష్టాలు 21 శాతం తగ్గాయి. తెలంగాణ రాష్ట్రంలో అనేక ముఖ్యమైన అంతర్జాతీయ కార్యక్రమాలు ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించబడ్డాయని తెలంగాణ డీజీపీ వెల్లడించారు.

## మోహన్ లాల్‌కి మాతృవియోగం

**టీ మీడియా ,డిసెంబర్ 30, కొచ్చి :**



ప్రముఖ మలయాళ నటుడు మోహన్ లాల్ తల్లి శాంతకుమారి(90) కన్నుమూశారు. ఆమె గతకొంత కాలంగా పక్షవాతం, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మంగళవారం మధ్యాహ్నం కొచ్చిలోని ఎలమక్కరలో ఉన్న మోహన్ లాల్ నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆమె అంత్యక్రియలు బుధవారం నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. శాంతకుమారి మరణవార్త విని పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. మమ్ముట్టి దంపతులు మోహన్‌లాల్ నివాసానికి చేరుకుని నివాళులర్పించారు.కాగా, మోహన్ లాల్ తండ్రి విశ్వనాథన్ నాయర్ 2005లో మరణించారు. వారి పెద్ద కుమారుడు ప్యారేలాల్ కూడా 2000లో మృతిచెందారు.

## స్టాక్ బోర్డ్, ధరల పట్టికను ఏర్పాటు చేయాలి

- మండల వ్యవసాయ అధికారి పైడితల్లి

**టీ మీడియా ,డిసెంబర్ 30, సుల్తానాబాద్:**



ఎరువుల అమ్మకందారులు విధిగా ఎరువుల దుకాణం వద్ద స్టాక్ బోర్డు, ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సుల్తానాబాద్ మండల వ్యవసాయ అధికారి పైడితల్లి అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కట్నపల్లి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి పైడితల్లి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని ఫెర్టిలైజర్ డీలర్స్, సొసైటీ సీఈవోలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పైడితల్లి మాట్లాడుతూ ప్రస్తుతం సుల్తానాబాద్ మండల%శీ%లో యూరియా నిల్వలు సరిపడ ఉన్నాయని, కావున రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా యూరియా పంపిణీ చెయ్యాలి అన్నారు. ఫెర్టిలైజర్ బుకింగ్ అప్ లో యూరియా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే ఈపీఓస్ లో ఎంటర్ చేసి యూరియా అమ్మాలని, అమ్మిన తర్వాత స్టాక్ రిజిస్టర్లో ఎంట్రీ చేయాలి, రసీదు ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు, ఫెర్టిలైజర్ డీలర్స్ , సింగిల్ విండోలా సీఈవోలు పాల్గొన్నారు.

## లోయలో పడిన బస్సు

(మొదటిపేజీ తరువాయి...)

సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డ్రైవర్, కండక్టర్ సురక్షితంగా ఉన్నట్లు సమాచారం.ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రమాదంలో చిక్కుకున్న బస్సు రాంనగర్‌లో ఉన్న కుమావున్ మోటార్ ఓనర్స్ యూనియన్ లిమిటెడ్‌కు చెందినది. ఈ బస్సు నంబర్ %ఖఖ 07్రాూ% 4025. బస్సు సోమవారం ఉదయం 11 గంటలకు రాంనగర్ నుంచి ద్వారహత్ నోబాడకు బయలుదేరింది. మంగళవారం ఉదయం, బస్సు ద్వారహత్ నోబాడ నుంచి రామ్‌నగర్‌కు ఉదయం 6:30 గంటలకు తిరిగి ప్రయాణమైంది. అయితే, గంటన్నర తర్వాత, ఉదయం 8 గంటల ప్రాంతంలో, బస్సు సైలపాణి బ్యాండ్ సమీపంలో ప్రమాదానికి గురైంది.ప్రమాదం సమయంలో బస్సులో మొత్తం 19 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులు మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడి ఉంటారని భావిస్తున్నారు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు, పరిపాలన, విపత్తు నిర్వహణ బృందాలు సంఘటన స్థలానికి చేరుకున్నాయి. పర్వత ప్రాంతం క్లిష్టంగా ఉండటం వల్ల, రక్షణ సహాయ కార్యకలాపాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఈ బస్సు ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. దుర్ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

**మోదీ సంతాపం**

బస్సు ప్రమాదంలో సంభవించిన ప్రాణనష్టంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. "ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం కారణంగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ ఆత్మీయులను కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా" అని మోదీ తెలిపారు.

**ప్రమాదంపై సీఎం ధామీ విచారం**

ట్విట్టర్‌లో ఒక పోస్ట్‌లో సీఎం ధామీ ఇలా రాశారు, "అల్మోరాలోని భికియాసైన్- వినాయక్ మోటార్‌వేలో భికియాసైన్ నుంచి రామ్‌నగర్‌కు వెళ్తున్న బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరం. జిల్లా యంత్రాంగం వెంటనే గాయపడిన ప్రయాణికులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించింది. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించారు. మొత్తం ఘటనను నిరంతరం పర్యవేక్షిస్తున్నా. నేను స్థానిక పరిపాలనా అధికారులతో నిరంతరం సంప్రదిస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నా" అని పుష్కర్? సింగ్ ధామీ తెలిపారు.

## ఎస్సై భూమేష్ బాధ్యతలు స్వీకరణ

**టీ మీడియా, డిసెంబర్ 30, రామకృష్ణాపూర్:**




క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఎస్ హెచ్ ఓగా నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై లింగంపల్లి భూమేష్.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూమేష్ ఎస్సై గా ఆర్కెపి పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎక్కడ కూడ రాజిపడేదే లేదని,పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు జోష్‌గా జరుపుకోండి

- హద్దులు మీరితే మాత్రం లాకప్ తప్పదు

**టి మీడియా ,డిసెంబర్ 30, హైదరాబాద్ బ్యూరో :**

న్యూ ఇయర్‌లోకి అడుగు పెట్టేందుకు ఇంకా ఒక్క రోజు మాత్రమే సమయం ఉంది. ఈ నూతన సంవత్సర వేడుకలు లైఫ్? లాంగ్? గుర్తుండిపోయేలా చేసుకోవాలని అందరూ ప్లాన్ చేసుకుంటుంటారు. కొన్నిచోట్ల ఇప్పటికే వేడుకల జోష్? ఊపందుకుంది. ఇదే సమయంలో న్యూ ఇయర్? వేడుకల పేరుతో మితిమీరి ప్రవర్తిస్తే మాత్రం ఊరుకునేది లేదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఆనందంగా గడపాల్సిన సమయంలో హద్దులు దాటి ప్రవర్తిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఎలాంటి అపశ్రుతులకు తావులేకుండా న్యూ ఇయర్ వేడుకలు చేసుకోవాలని సూచిస్తున్నారు.



**పోలీసు శాఖ వారి హెచ్చరిక, సూచనలు ఇవే**

మితిమీరిన వాహనవేగం పనికి రాదు.మితిమీరే ఉత్సాహం ప్రమాదాలను కొని తెస్తుంది.మైనర్లు ద్విచక్ర వాహనం, కారు నడపరాదు.8 ఏళ్లలోపు వారు వాహనం నడిపితే యజమానిపైనా కేసు పెడతారు.ట్రిపుల్? రైడింగ్? చేసినా, సైలెన్సర్లు తీసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినా వాహనం స్వాధీనం చేసుకుంటారు.రహదారులు, కూడళ్లలో గుమికూడి కేక్?లు కట్? చేయరాదు.బాణసంచా కాల్చకూడదు.కాలనీలు, గేటెడ్? కమ్యూనిటీలు, ఇంకెక్కడైనా డీజేలతో హోరెత్తించడం అనేది నిషేధం.తల్లిదండ్రులు పిల్లలను వేడుకలకు బయటకు పంపకూడదు.వాహనాలపై ర్యాలీగా, వేగంతో వెళ్లకూడదు. ఇలా వెళ్లి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవు.

**నిజామాబాద్ జిల్లాలో తనిఖీలు ముమ్మరం**

గతేడాది డిసెంబర్? 31న నిజామాబాద్?లో 31 మందిపై డ్రంకెన్? డ్రైవ్? కేసులను పోలీసులు నమోదు చేశారు. ఇక్కడ కొత్త ఏడాది జనవరిలోనూ, ఈ చివరి వారంలోనూ రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగింది. ఇక్కడ ఆందోళన చెందాల్సిన విషయం ఏంటంటే ప్రమాదాల బారిన పడినవారిలో యువతే ఎక్కువగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మునుపటిలాగే న్యూ ఇయర్? వేడుకల వేళ పోలీసు కమిషనరేట్? పరిధిలో పోలీసులు ఆంక్షలను విధిస్తున్నారు. నిజామాబాద్? జిల్లాలోని అన్ని పోలీస్? స్టేషన్ల పరిధిలో ఈనెల 31న సాయంత్రం 6 నుంచి పూర్తిస్థాయి నిఘాను ఏర్పాటు చేయనున్నారు. గ్రామాల్లోనూ ఫుల్? గస్తీని పెంచనున్నారు. రహదారులపై డ్రంకెన్? డ్రైవ్? తనిఖీలు విస్తృతం చేయనున్నారు. నిజామాబాద్? నగరంతో పాటు ఆర్మూర్?, బోధన్?, భీమ్?గల్? పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో బందోబస్తు ఏర్పాటు చేశారు. వారం రోజులుగా తనిఖీలను ముమ్మరం చేశారు.

**పోలీసు వారి న్యూ ఇయర్ నిబంధనలు**

కార్యక్రమం జరిగే ప్రాంతంలో ప్రవేశం, బయటకు వెళ్లే మార్గాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి.పార్టీల్లో అశ్లీల డ్యాన్సులు, అసభ్యత ఉండకూడదు.గెస్ట్?ల భద్రత, ట్రాఫిక్? నిర్వహణకు సిబ్బంది ఉండాలి.బహిరంగ ప్రదేశాల్లో లౌడ్?స్పీకర్లు, డీజేలను రాత్రి 10 గంటలకు నిలిపివేయాలి.ఇండోర్? లో అర్ధరాత్రి 1 గంట వరకు తక్కువ శబ్దం(45 డెసిబుల్?) సౌండ్? మాత్రమే ఉండాలి. పార్టీల్లో బాణసంచాకు అనుమతి నిరాకరణ పబ్?లు, బార్లలో మైనర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. వెహికల్? పార్కింగ్?కు తగిన ఏర్పాట్లు చేయాలి. మత్తు పదార్థాలు(డ్రగ్స్?) విక్రయించినా, వాడినా కేసులు తప్పవు. ఎంజాయ్? చేసే ప్రాంతం కెపాసిటీకి మించి పాస్?లు/ టికెట్లు/ కూపన్లు ఇవ్వకూడదు.

**న్యూ ఇయర్? వేడుకల నుంచి బయటకు వచ్చాక జాగ్రత్త**


'బార్లు, పబ్?ల నిర్వాహకులు కస్టమర్స్?ను సురక్షితంగా గమ్యం చేర్చేందుకు క్యాబ్స్?, డ్రైవర్లను ఏర్పాటు చేయాలి. మందుకొట్టి వాహనం నడుపుతూ పట్టుబడితే కేసు నమోదు చేస్తారు. పట్టుబడిన వాహనాన్ని పోలీస్? స్టేషన్?కు తరలిస్తారు. న్యాయస్థానం రూ.10వేల వరకు జరిమానా విధించడం లేదా 6 నెలలు జైలుశిక్షను విధించవచ్చు. నిబంధనలు ఉల్లంఘించిన వారి డ్రైవింగ్? లైసెన్స్? 3 నెలలు పూర్తిగా సస్పెండ్? చేసే అవకాశం కూడా ఉంది. మైనర్లు బండి నడుపుతూ పట్టుబడితే, ప్రమాదానికి కారణమైతే ఓనర్?దే బాధ్యత. బైక్?లకు సైలెన్సర్? తొలగించి శబ్ధ కాలుష్యానికి కారకులు కాకూడదు. హైదరాబాద్? నగరవ్యాప్తంగా షీ టీమ్స్? నిఘా ఉంచుతున్నారు.' అని హైదరాబాద్? సీపీ సూచించారు.

# పెట్రేగి పోతున్న భూమాఫియా

- రాజకీయ నేతల కనుసన్నల్లో

**టీ మీడియా ,డిసెంబర్ 30, అమరావతి బ్యూరో :**

రాష్ట్రంలో భూ మాఫియా పెట్రేగిపోతోంది. భూముల ధరలకు పలు ప్రాంతాల్లో రెక్కలు వస్తుండటంతో రాజకీయ నేతల కనుసన్నల్లోని మాఫియా కన్ను విలువైన భూములపై పడింది. గతేడాదితోపోల్చితే ఈ ఏడాది ప్రాపర్టీ కేసుల నమోదు సంఖ్య పెరిగింది. ఆస్తులకు సంబంధించి కడప, అల్లూరి సీతారామరాజు, గుంటూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అత్యధికంగా నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. మరో వైపు విశాఖపట్టణం, విజయనగరం, అనకాపల్లి ప్రాంతాల్లో భూ వివాదాలకు సంబంధించి ఫిర్యాదులు ప్రభుత్వానికి అందుతున్నాయి. ఆస్తి వివాదాలకు ప్రధానంగా రెవెన్యూ రికార్డులు సరిగా లేకపోవడం, ఆర్ఓఆర్‌లో ఒక పేరు ఉంటే వెబ్‌ల్యాండ్‌లో మరొకరి పేరు నమోదు చేయడం. జాయింట్ ఎల్‌పిఎమ్‌లు, రికార్డుల్లో విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో భూ విస్తీర్ణానికి తేడా ఉండటం



వివాదాలకు ప్రధాన కారణంగా గుర్తించారు. అంతేకాకుండా ప్రాపర్టీ ( ఆస్తులు, భవనాలు) కు ధరలు పెరగడం కూడా వివాదాలు పెరిగేందుకు కారణంగా భావిస్తున్నారు. ప్రధాన నగరాల్లో సిసి కెమెరాలు, డ్రోన్లతో పర్యవేక్షిస్తున్నప్పటికీ నేరాలు అదుపులోకి రాక పోవడం శాంతి భద్రతలకు సవాల్‌గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వైఎస్ఆర్ కడప జిల్లాలో 2023 డిసెంబరు నుంచి 2024 నవంబరువరకు 390 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా, 2024 డిసెంబరు నుంచి 2025 నవంబరు వరకు 547 కేసులు నమోదయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గతేడాది 53 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 65 కేసులు నమోదయ్యాయి. అన్నమయ్య జిల్లాలో గతేడాది 316 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 375 కేసులు నమోదయ్యాయి. గుంటూరు జిల్లాలో గతేడాది 1049 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 1303 కేసులు నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

ప్రాపర్టీ కేసులు నమోదు ( జిల్లాల వారీగా)

| జిల్లా | 2023 డిసెంబరు నుంచి 2024 నవంబరు వరకు | 2024 డిసెంబరు నుంచి 2025 నవంబరు వరకు | పర్సంటేజ్ /ట్రెండ్ |
|---|---|---|---|
| వైఎస్ఆర్ కడప | 380 | 547 | 44.0 |
| అల్లూరి సీతారామరాజు | 53 | 65 | 22.6 |
| అన్నమయ్య | 316 | 375 | 18.7 |
| గుంటూరు | 1,049 | 1,203 | 14.7 |
| పార్వతీపురం మన్యం | 109 | 123 | 12.8 |
| శ్రీసత్యసాయి | 402 | 445 | 10.7 |
| అంబేద్కర్ కోనసీమ | 408 | 451 | 10.5 |
| పల్నాడు | 558 | 606 | 8.6 |
| ఏలూరు | 916 | 974 | 6.3 |
| శ్రీకాకుళం | 389 | 412 | 5.9 |
| విశాఖపట్నం | 1128 | 1189 | 5.4 |
| నెల్లూరు | 816 | 848 | 3.9 |

# ఏపీవ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**తరలివచ్చిన భక్త సందోహం**

**టీ మీడియా ,డిసెంబర్ 30, అమరావతి :**



ధనుర్మాసంలో వచ్చే వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక విశిష్టత వుందనీ, ఈ రోజున విష్ణుమూర్తి వైకుంఠ ద్వారాలు తెరుస్తారనీ, ఆయనను దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం, స్వర్గద్వార ఏకాదశి అని కూడా పిలిచే ఈ రోజునే మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తారని పురాణాలు చెబుతున్నాయి.

**భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు**

వైకుంఠ ఏకాదశి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే వైష్ణవాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నందిగామలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, తిరువూరు శ్రీ కోదండ రామాలయం, జగ్గయ్యపేటలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో ఉత్తరద్వార దర్శనానికి జనం పోటెత్తారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని పట్టణాలు, గ్రామాల్లోని వెంకటేశ్వరస్వామి ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. విజయవాడ లబ్బీపేటలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వైకుంఠ ద్వారాలను తెరిచి దర్శనానికి అనుమతించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా తాగునీరు, పాలు ఏర్పాటు చేశారు. గన్నవరంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దర్శనం కోసం భక్తులు కిలోమీటర్ల మేర బారులు తీరారు.

**తరలివచ్చిన భక్త సందోహం**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా కడప జిల్లాలోని ఆలయాలు తెల్లవారుజామున నుంచే భక్తులతో రద్దీగా మారాయి. కడపలోని తిరుమల తొలిగడప దేవుని కడప శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామయ్య స్వామి ఆలయాలకు తెల్లవారుజామున రెండు గంటల నుంచే భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. భక్తులకు ఇబ్బందులకు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.జమ్మలమడుగులోని శ్రీ నారాపుర వెంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆలయ పూజారులు వైకుంఠ ఏకాదశి విశిష్టతను భక్తులకు తెలియజేశారు. కోనసీమ తిరుమలగా పేరుగాంచిన ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

**కన్నుల పండువగా వైకుంఠ ఏకాదశి**

అనంతపురం జిల్లా రాయదుర్గం కోటలో వెలసిన సుప్రసిద్ధ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి అర్చకులు వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. ఉరవకొండ శ్రీవెంకటేశ్వరస్వామి, బెలుగుప్ప మండలం శ్రీరంగాపురం రంగనాథస్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుండడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, కనిగిరి, పామూరు మండలాల్లోని ఆలయాలు గోవిందా నామస్మరణతో మార్మోగాయి. విష్ణుమూర్తి ఉత్తర ద్వారం ద్వారా ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. రాజమహేంద్రవరం మెయిన్ రోడ్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం ద్వారా భక్తులు విష్ణుమూర్తిని దర్శించుకున్నారు. ఉత్సవ మూర్తులను వివిధ పుష్పాలు, కరెన్సీ నోట్లతో అలంకరించారు.గోదావరి జిల్లాల్లో ముక్కోటి ఏకాదశి పూజలను భక్తులు ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పలు ఆలయాలను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ప్రధానంగా వెంకటేశ్వర స్వామి ఆలయాల వద్ద ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు బారులు తీరి స్వామివారిని భక్తులు దర్శనం చేసుకున్నారు. అమలాపురం అంబాజీపేట లంకల గన్నవరం అప్పనపల్లి బెండమూర్లంక తదితర గ్రామాలలో వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు కిటకిటలాడారు

**తిరుమలలో స్వర్ణ రథోత్సవం**

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో స్వర్ణ రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథంపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఊరేగుతూ భక్తులకు అభయప్రదానం చేశారు. మరోవైపు ఉత్తర ద్వార దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు తిరుమలకు తరలి వస్తున్నారు.